**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
**తేది : 20 జనవరి, 2022.**

**పిఆర్‌సి జిఓలను వెనక్కు తీసుకోవాలి**
**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**
**ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆందోళనకు సిపిఎం మద్దతు**
**ప్రభుత్వం మొండివైఖరి వీడాలి**

ఉపాధ్యాయులు, ఉద్యోగుల ఆందోళనకు దిగిన నేపథ్యంలో పిఆర్‌సి విషయంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరించకుండా ఇటీవల విడుదల చేసిన జిఓలను వెనక్కు తీసుకుని చర్చలను పునరుద్ధరించి మెరుగైన పిఆర్‌సి ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు కోరారు. ఆందోళన నేపథ్యంలో పాధ్యాయుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండు చేశారు. గురువారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు వేలమంది అన్ని జిల్లాల్లో పోరాటంలోకి వచ్చారని, నిర్బంధాలను అధిగమించి ఆందోళనలో పాల్గొన్నారని తెలిపారు. వారందరినీ సిపిఎం రాష్ట్ర కమిటీ తరుపున అభినందిస్తున్నామన్నారు. ఫ్యాప్టో ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటానికి మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగుల మొర వినకుండా హేతుబద్ధత పరిశీలించకుండా మొండిగా జిఓలు తీసుకురావడం ఆక్షేపణీయమన్నారు. న్యాయబద్ధంగా వ్యవహరించకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమస్యను పరిష్కరించడంపై శ్రద్ధ చూపకుండా నాయకులను అరెస్టుచేసి స్టేషన్లలో పెట్టి వారితోనే ఫోన్లు చేయించి ఉద్యోగులు ఆందోళనకు రావొద్దని బెదిరింపులకు దిగడం అప్రజాస్వామికమని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని సూచించారు. అలా కాకుండా ఉద్యోగుల మెడపై కత్తిపెట్టి ఉద్యమాన్ని అణచాలని ప్రయత్నించడం అవివేకమవుతుందని తెలిపారు. ఈ విషయాన్ని సమ్మెదాకా పోనివ్వకుండా సత్వరం పరిష్కరించాలని కోరారు. అశుతోష్ మిశ్రా నివేదిక ఆధారంగా పిఆర్‌సిని ప్రకటించాలని సూచించారు.

**(జె.ప్రభాకర్)**
ఆఫీసు కార్యదర్శి